సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 11, డిసెంబర్ 2023 పేజీలు - 8

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి




యాదాద్రిభువనగిరి సూర్య ప్రతినిధి : ఆదివారం హైద్రాబాద్‌లోని సెక్రటేరియట్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెల్పారు.

# మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి

## సచివాలయంలో తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు

## ముఖ్యమైన ఫైళ్ల మీద సంతకాలు చేసిన కోమటిరెడ్డి





*నల్లగొండ జిల్లా బ్యూరో*

రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్ సచివాలయం లోని తన చాంబర్ లో వేద పండితుల చేత పూజలు నిర్వహించి అధికారికంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నల్లగొండ శాసనసభ్యునిగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజయం సాధించిన విషయం విధితమే. మంత్రిగా బాధ్యతలు చేపట్టి ముఖ్యమైన ఫైళ్లమీద సంతకాలు చేపట్టే ప్రక్రియను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్ఛరణాలతో ఆశీర్వదించి కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన రహదారులన్నింటిని పునర్నిమానం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. ప్రాధాన్యతను బట్టి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆయన సోదరుడు మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని కనగల్, తిప్పర్తి, నల్లగొండ మండలాల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గ సభ్యులుగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొంది ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తన సొంత గ్రామం వలిగొండకు విచ్చేసిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శాలువా గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపించారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి, ఆలయంలో రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వలిగొండ బిడ్డగా మీరందరూ అత్యధిక ఓట్లు మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నేను మీ అందరిని కూడా ఎమ్మెల్యేలుగా భావిస్తున్నానని కొనియాడారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉందని తెలియజేశారు ఫిలాయిపల్లి బునాది గాని కాల్వ, ధర్మారెడ్డి కాల్వ ద్వారా వచ్చే పారు నీరు అందరికీ అందే విధంగా అభివృద్ధి చేస్తానని కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును శుభ్రం చేయడానికి ఇరిగేషన్ అధికారితో మాట్లాడతానని తెలియజేశారు. భువనగిరి నియోజకవర్గానికి మిగతా 2లో

# మంత్రి ఉత్తమ్‌ను కలిసి కేజీ టూ పీజీ విద్యాసంస్థల నాయకులు

కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లో కేజీ టూ పీజీ విద్యా సంస్థల రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఉత్తమ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కేజీ టూ పీజీ విద్యా సంస్థల రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, సూర్యనారాయణరెడ్డి ఉన్నారు.



# మహిళలకు పేద ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ ఉద్దేశం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే

## మహిళలతో పాటు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మహిళలకు పేద ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేసిన బస్ ను మునుగోడు సెంటర్లో రిబ్బన్ కట్ చేసి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో పాటు కొంత దూరం బస్సులో ప్రయాణం చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బస్సులో ప్రయాణిస్తున్న సందర్భంలో పథకం ఎలా ఉందని మహిళల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు, ఆర్టీసీ అధికారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన జెడ్పీటీసీ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః రోడ్ల భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆదివారం శాలీగౌరారం జెడ్పీటీసీ ఎర్ర రణిల యాద గిరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రిగా భాద్యతలు స్వీరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు సర్పంచ్ జయమ్మ, అర్వపల్లి, నాగారం మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ, మహలక్ష్మి పథకాలను ప్రారంబించనున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## - ఎంపిపి గంధమల్ల ఆశోక్



భువనగిరి (ఆలేరు), మేజర్‌న్యూస్ ః సోమవారం ఉదయం 10గంటలకు ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ మరియు మహలక్ష్మి పథకాలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐటయ్య చేతుల మీదగా ప్రారంబంఇస్తున్నారని,ఈ కార్యక్రమమునకు ఆలేరు నియోజక వర్గ కాంగ్రేస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు,మండల టౌన్ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఆలేరు ఎంపిపి గంధమల్ల ఆశోక్.

# ఘనంగా యువ క్రిష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హస్తినాపురం నవీన హాస్పిటల్ వైస్ చైర్మన్ యువ కృష్ణారెడ్డి(36) పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్. సుభాన్ రెడ్డి, జాల తిలక్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ నేనావత్ రాజేందర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# స్వామివారి దర్శించుకున్న ఏపీ మంత్రి



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి పి.విశ్వరూప్ వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా సూపర్డెంట్ రాజన్ బాబు లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి వెంకటరెడ్డిని కలిసి

# శుభాకాంక్షలు తెలిపిన వనం హర్షని చంద్రశేఖర్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట ఎంపిటిసి సభ్యురాలు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్, ఆదివారం తెలంగాణ సెక్రటరీలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి అభినందనలు తెలిపి, భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధిలో అగ్రగామిక ఉంచాలని వారిని, వనం హర్షని చంద్ర శేఖర్ కోరారు. మండలంలో పెండిం గ్‌లో ఉన్న అన్ని రోడ్లలో వెంటనే రిపేరు చేయించాలని, మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# ఎమ్మెల్యే కుంభం సమక్షంలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులు ఆదివారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన వారు గోరుగంటి ముత్యాలు, సిద్ధగోని శివ తదితరులు ఉన్నారు.ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, బసవలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్, మండల నాయకులు మన్నె వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బోదాసు చిన్న ఈదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గోరుగంటి రవీందర్, ఉపాధ్యక్షులు సైదులు, ఉడతల మురళి తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

(మొదటిపేజీ తరువాయి)

250 కోట్లతో స్పోర్ట్స్ కోర్ట్ వచ్చిందని జిల్లా కలెక్టర్ తో స్థలం సమీక్షించిన తర్వాత ఏర్పాటు చేస్తామని తెలిపారు ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు పథకాలు అమల్లోకి వచ్చాయని మిగిలిన పథకాలు ప్రజలందరికీ లబ్ధి చేకూరాతుందని ధీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అని తెలిపారు. వలిగొండకు మంచి పేరు మీకు మంచి పేరు తెస్తా అని అన్నారు. మండల పరిధిలోని సంగెం వంతెన గోకారం వంతెన గ్రామాలలో డబుల్ రోడ్డుల పరిష్కారం కోసం రోడ్డు రవాణా శాఖ మంత్రి సహకారంతో రోడ్ల మరమ్మతులు చేపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, స్థానిక ఎంపిటిసిలు కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ, రాజు, నాయకులు బత్తిని సహదేవ్, పబ్బు సురేందర్, గరెస్ రవి, మహమ్మద్ అబ్దుల్ రావుఫ్, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, వివిధ గ్రామ ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులు విచక్షణ మరిచి చిల్లర మాటలు మాట్లాడడం సరికాదు

## డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అధికారం కోల్పోయిన వెంటనే భీఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తాను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండు రోజులు కాకముందుకే మాజీ మంత్రులు హరీష్ రావు, కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్ రావు, విచక్షణ మరిచి చిల్లర మాటలు మాట్లాడడం అత్యంత దారుణమని అన్నారు. గత కెసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించింది వాస్తవమా కాదా అని మాజీ మంత్రులు ఒకసారి ఆలోచించి మాట్లాడాలన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కోట్ల రూపాయలు అవినీతి చేసిన మీరు కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడే అర్హత కూడా లేదని విమర్శించారు. ఇప్పటికైనా మాజీ మంత్రులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్‌లో సముచిత స్థానం లభిస్తుంది

## - కాటం వెంకన్న - తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం హామీ

## - బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులను అణిచివేత ధోరణి

## తెలంగాణ ఉద్యమకారులకు వేముల వీరేశం భరోసా

చిట్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యమకారులకు గౌరవం దక్కుతుందని చిట్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్యమకారులు కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల పాల కేంద్రంలో నిర్వహించిన ఉద్యమకారుల ముఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మహనీయులు కాలోజీ నారాయణరావు స్ఫూర్తితో పోరాటం చేశామని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులను పట్టించుకోకపోగా బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వాలు కూడా ఇవ్వకుండా అణచివేసే ధోరణి చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశం అప్పుడు మాకు నేను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని, అమరుల కుటుంబాలను ఆదుకుంటామని తెలిపడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఉద్యమకారులకు అమరుల కుటుంబాలకు 250గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం నాయకత్వంలో ఉద్యమకారులమంతా పని చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ప్రకటించిన ఆరు హామీల్లో హామీలను సోనియాగాంధీ పుట్టిన రోజు అమలుపరచడం గొప్ప విషయమన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు కోనేటి యాదగిరి, జక్కలి మల్లేశం, కొండ కింది వెంకటరెడ్డి, గోలి మహేష్, కురాకుల సురేష్, ఆరూరి పాండు, చిరగోని గణేష్,సాగర్ల నరేష్, మెట్టు అశోక్, మెట్టు నరసింహ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

## ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి





కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : మహాలక్ష్మి పథకం మహిళలకు వరమని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీఎం శ్రీహర్ష, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు

# ఎమ్మెల్యే కుంభంకి ఆహ్వానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆదివారము ఆహ్వానం పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి సంజు గురుస్వామి, ఆడేపు అరవింద్ గురుస్వామి, సందీప్, మనీ, రాజు, సాయి తదితరులు ఉన్నారు.

# పాముకాటుతో రైతు మృతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పాముకాటుతో రైతు మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని వంకమామిడి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వంకమామిడి గ్రామానికి చెందిన ఊదరి లింగస్వామి (45 )రైతుకు ఐదు ఎకరాల సొంత పొలంతో పాటు ఇంకా పది ఎకరాలు కౌలు చేసుకుంటూ వరి పంటలు పండిస్తున్నారు .ఆదివారం సాయంత్రం తన భార్యతో పొలం పనులు ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో పొలం గట్టుపై నడుచుకుంటూ వస్తున్న లింగస్వామిని పాము కాటు వేయడంతో వెంటనే భార్య అనిత గమనించి హుటాహుటిన హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్తున్న క్రమంలో లింగస్వామి మార్గమధ్యలో మృతి చెందాడు. లింగస్వామికి ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## చేయూత పథకంలో ఆరోగ్యశ్రీ కింద ప్రతి పేదవారికి

# కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో చేయూత పథకాన్ని ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : చేయూత పథకంలో ఆరోగ్యశ్రీ కింద ప్రతి పేదవారికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో చేయూత పథకాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ వైయస్సార్ పేద ప్రజలకు వైద్యం కార్పొరేట్ ఆసుపత్రిలో అందించడానికి ప్రారంభించిన ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గొప్పదని కొనియాడారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి రాష్ట్ర పెద్దలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, డిటిసివో కళ్యాణ్ చక్రవర్తి, మండల వైద్యాధికారులు మాధురి, నర్మద, స్ఫూర్తి, ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి, తాడురి వెంకట్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు పంచాయతి కార్యదర్శి మురళి మోహన్‌తో పాటు అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చిన్న కొండూరు రోడ్డు నుండి హైస్కూల్ వరకు

# రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేయాలి



## దండ అరుణ్ కుమార్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని చిన్న కొండూరు రోడ్డు నుండి హైస్కూల్ వరకు రోడ్డు విస్తరణ పనులను తక్షణమే చేయాల్సిందిగా చౌటుప్పల్ మున్సిపల్ సిపిఎం సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ నిత్యం రద్దీగా ఉండే చిన్న కొండూరు రోడ్లో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యంగా భువనగిరి జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారి అయిన చిన్న కొండూరు రోడ్డును గతంలో అధికారులు నిర్ణయించిన ప్రకారం తూర్పు 33 ఫీట్లు పడమర 33 ఫీట్లు మొత్తం 66 ఫీట్ల రోడ్డు విస్తరణ చేయడంతో ప్రజలకు సౌకర్యార్థంగా ఉంటుందని తెలియజేశారు. ఈ విస్తరణలో భాగంగా ఎక్కువ మొత్తంలో భూమి కోల్పోతున్న బాధితులకు గతంలోనే మున్సిపల్ సమావేశంలో ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని కౌన్సిల్ తీర్మానించడం జరిగిందని తక్షణమే చిన్న కొండూరు రోడ్డు విస్తరణ పనులను మొదలుపెట్టి పూర్తి చేయాల్సిందిగా కోరారు. చౌటుప్పల్ చిన్న కొండూరు రోడ్డు వ్యాపార వాణిజ్యాలకు సంబంధించి, విద్యాసంస్థలకు సంబంధించి, హాస్పిటల్‌కి సంబంధించి నిత్యం రద్దీగా ఉంటుంది కాబట్టి వెంటనే రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చిన్న కొండూరు రోడ్డునూ వర్షంలో నాసిరకంగా రోడ్డు వేసి ప్రభుత్వ నిధులను దుబారా చేశారని ఇప్పటికైనా నాణ్యతతో కూడిన రోడ్డును నిర్మించాలని అన్నారు.

## మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా

# ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన ఏ ఒక్కరిని వదలను

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- గత ఎమ్మెల్యే నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన నాసిరక పనుల పై ఆరా తీస్తా
- నిజమని తేలితే కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటా
- దండు మల్కాపురంలో ఉన్న కాంధీశికుల భూమిపై విచారణ జరిపిస్తా
- చౌటుప్పల్ మండలంలో ఉన్న కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకుంటా



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలో అద్భుతమైన మెజార్టీ తో గెలిపించిన మునుగోడు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడు శాసనసభ్యుడిగా ఎన్నికైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న తన క్యాంపు కార్యాలయానికి మొదటిసారిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మా ప్రభుత్వం లేకపోవడంతో మునుగోడు అభివృద్ధికి నిధులు తెలేకపోయానని దానికోసమే రాజీనామా చేసి కెసిఆర్ ప్రభుత్వంపై కొట్లాడానన్నారు. మునుగోడులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారని.మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో చౌటుప్పల్ వరకు మెట్రో రైల్ విస్తరణ చేపట్టడానికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా చౌటుప్పల్ మండలంలో పొల్యూషన్ సమస్య ఎక్కువగా ఉంది కావున భావితరాలకు ఇబ్బంది కలగకుండా అటువంటి కంపెనీల పై చర్యలు తీసుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తానని తెలియజేశారు.గతంలో ఉన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మంత్రి జగదీశ్ రెడ్డి , చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం రెవెన్యూ పరిధిలోని కాంది శికుల భూమిని కబ్జా చేశారన్నారు. అట్టి భూమిని పూర్తిగా విచారణ జరిపించి ప్రభుత్వానికి అప్పజెప్తానన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలను కబ్జాపెట్టిన ఏ ఒక్కరిని కూడా వదిలి పెట్టనని అన్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన నాసిరకముతో చేసిన అన్ని కట్టడాలపై దర్యాప్తు చేస్తా నిజమని తేలితే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటారని అన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ కార్యకర్తకైనా నిత్యం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్, మండల పార్టీల అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మొగదాల రమేష్ గౌడ్, చిక్క నరసింహ, చౌటుప్పల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
11-12-2023 సోమవారం

# మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - ఇంతియాజ్ అహ్మద్




భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః దేశంలోని ప్రతి ఒక్కరు మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమీషన్ రాష్ట్ర పీఆర్ఓ సయ్యద్ స్వేద ఇస్రత్ జహన్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇంతియాజ్ మరియు బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేశ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం భువనగిరి పట్టణంలోని కార్యలయంలో ఆంతర్జాతీయ మానవ హక్కుల దినోవత్సవంను ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను ఉల్లంఘనలు జరుగుతున్నాయని, వాటిని మేధావులు, ప్రజా సంఘాల నాయకులు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమములో పలువురు నాయకులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ అభయ హస్తం



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ ః తెలంగాణ ప్రజలందరూ బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి విముక్తి చెంది కాంగ్రెస్ అభ్య హస్తమని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. నేరేడుచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎఐవైఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగించి నిరుద్యోగం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంని, ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పారని, అధికార దాహంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో అవినీతికి పాల్పడ్డారని, దళిత బంధు, బీసీ బంధు లాంటి ఎన్నో ప్రభుత్వ పథకాల్లో మంత్రులు ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడడం వల్లనే ప్రజలు విరక్తి చెందారని, చేసిన మోసాలకు ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చె ప్పారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఎద్దేవ చేయడం సిగ్గుచేటని, రైతు బంధు పథకంలో ఎవరు అంత లబ్ది పొందుతున్నారో ప్రజలందరూ గుర్తించారని, రైతు బంధు కోసం హరీష్ రావు ఎంత తాపత్రయపడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా హరీష్ రావు, కేటీఆర్ తమ చుట్టూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునొ చట్టసభలో అడుగు పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు గోరుగంతం శ్రీనివాస్, శ్రీపాద శ్రీను, బాలరాజు, నగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జోనల్ లెవెల్ సైన్స్ ఫెయిర్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేటి నుండి మూడు రోజులు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జీవిగూడెం ఎస్ఎల్‌బీసీ నందు జోనల్ లెవెల్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ జాయింట్ సెక్రెటరీ అడిషనల్ సెక్రెటరీ, నల్గొండ జిల్లా ఆర్‌సిఓ హాజరవుతారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని గురుకుల పాఠశాల లలిత తెలియజేశారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన నేనావత్ బాలునాయక్





దేవరకొండ, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలులో భాగంగా నేడు దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్లో ప్రభుత్వం వైద్య సాయం 10 లక్షలు ఆరోగ్యశ్రీ భీమా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు, మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను తప్పకుండా రానున్న 100రోజుల్లో అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి న రసింహ, ఎంపీపీ జానీ యాదవ్, పి ఎస్ సి చైర్మన్ జాల నర్సింహారెడ్డి, డాక్టర్ రాములు నాయక్, సిరజ్ ఖాన్ వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బద్దం ప్రవీణ్ రెడ్డి




చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం ఖమ్మం జిల్లాలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొని ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని. మంత్రిని కోరినట్లు ప్రవీణ్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్ రెడ్డి, ఇమ్మారెడ్డి దయాకర్ రెడ్డి, యూత్ నాయకులు బొక్క హరీష్, తావాడబోయిన కృష్ణ, ముదిరాజ్ కొంపల్లి మధుసూదన్ రెడ్డి, సామనబోయిన శ్రీకాంత్ యాదవ్, కొత్త శ్రీనివాస్ రెడ్డి, బోకూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్ముల మోహన్ రెడ్డికి ఘన సన్మానం




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా పట్టణంలోని 3వ వార్డు పాతపల్లేకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆదివారం ఉదయం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలోని 5వ అంతస్తులోని రూమ్ నెంబర్ 11లోని తన కార్యాలయంలో అధికారికంగా పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిని కలిసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# లింగ భేదం లేకుండా విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ ఇవ్వాలి

## డి.రవి పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః లింగ భేదం లేకుండి విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ ఇవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యు)ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా వెల్దండ మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పివైఎల్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ అహంకారం, నియంతృత్వం రారస్థాయి చేరడం, విద్యార్థి, నిరుద్యోగుల, ప్రజల సమస్యలను గాలికి వదలడంతో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన వసతులు సౌకర్యాలు కల్పిస్తారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వస్తృతంగా తమతమ వేదికల్లో మ్యానిఫెస్టో లో ప్రచారం చేశారు. అది నమ్మిన విద్యార్థులు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో లింగ భేదం లేకుండా విద్యార్థులందరికి ఉచితంగా బస్ పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా సహబ్బాయ కార్యదర్శి కామల్ల సుందరయ్య, జిల్లా నాయకులు కారింగుల నాగరాజు, పిడిఎస్యూ జిల్లా నాయకులు కామల్ల బాలు, ఉదయ్, శ్రీను, అంజయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లెగూడెం గ్రామంలో గూడూరు నారాయణ రెడ్డి సౌజన్యంతో

# వాటర్ ప్లాంట్ ప్రారంభం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పల్లెగూడెం గ్రామంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం గూడూరు జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ త్రాగునీటి సమస్య అధిగమించేందుకు గూడూరు నారాయణ రెడ్డి తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సప్పిడి భారతమ్మసంజీవరెడ్డి, ఉప సర్పంచ్ పావనిజంగా రెడ్డి, సప్పిడి సుధాకర్ రెడ్డి,అప్పరెడ్డిసురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, యాదిరెడ్డి,మాధవ రెడ్డి,భారత్ రెడ్డి పాల్గొన్నారు.

# గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డెన్ స్టార్ అందుకున్న గండేపల్లి సుమలత



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ : గ్రేటర్ వరంగల్ జిల్లా ఎన్ ఎస్ 24 టీవీ వారి సౌజన్యంతో శనివారం హైదరాబాద్ మల్కాజ్‌గిరి లోని సాయిలింగ బ్లాంకెట్ హాల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ లో మహానంది పురస్కార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా నకిరేకల్ కు చెందిన అన్నమయ్య కళాసమితి ప్రెసిడెంట్, సంగీత గురువు, గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోల్డెన్ స్టార్ వరల్డ్ బుక్, జీనియస్ వరల్డ్ బుక్ గ్రహీత గండేపల్లి సుమలత మహానంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తను నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నమయ్య కీర్తనల శిక్షణను గుర్తించి ఈ అవార్డును అందజేసిన ఎన్ ఎస్ 24 యాజమాన్యమునకు, కాకతీయ, మహానంది పురస్కారాలు 2023 కార్యక్రమానికి సహకరించిన సభ్యులకు అవార్డు గ్రహీతలకు, ముఖ్య అతిథులకు ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# గెల్లి రామలింగయ్య వర్ధంతిలో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన గెల్లి సతీష్ తండ్రి గెల్లి రామలింగయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి పైడిమర్రి రంగనాథ్, మండల మాజీ జడ్పీటీసి పెండె శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండెం ముత్యాలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణాపురం ప్రాజెక్టు వెనక రహస్య కోణం

**రిడ్జ్ ఒకటి నుండి ప్యాకేజీ ఐదుకు అక్రమంగా మట్టి తరలింపు**

**ప్యాకేజీ ఐదుకు సంబంధించిన గూడుపుఠాని**

**ఆనకట్ట అవినీతి వెనకాల ఉన్న అధికారి ఎవరు**






మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రాజెక్టు నిర్మాణాలు పురుడు పోసుకుంటే చుట్టుపక్కల గ్రామాలు సత్యశ్యామలం అవుతాయని ముంపునకు గురైన బాధితులు తమ పంట పొలాలను, ఉన్న ఇల్లును త్యాగం చేసి ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారు. జిల్లాలోని లక్ష్మాపురం ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉన్నది. ప్రాజెక్టు నిర్మాణం కొన్ని ప్యాకేజీలుగా డివైడ్ చేసి సబ్ కాంట్రాక్టర్లను నియమించుకున్నారు. రిడ్జ్ నెంబర్ 5 ప్యాకేజ్ నెంబర్ 5 ఐదులో భారీగా అవినీతి జరిగినట్లు లక్ష్మాపురం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజల కోసం నిర్మింపబడే ఈ ప్రాజెక్టుల వలన నిజంగా లాభపడుతున్నది ఎవరు. నిజంగా ప్రభుత్వం చెల్లించిన మొత్తాన్ని ప్రాజెక్టు కోసం ఖర్చు చేస్తున్నారా అనే సందేహాలు మిలియన్ డాలర్ల ప్రశ్నలన్నాయి. ఆనకట్ట నిర్మాణ పరిసర ప్రాంతాల్లో ఆనకట్ట ఎత్తుకు 10 రెట్ల దూరంలో మట్టిని తవ్వొద్దని నిబంధనలు చెబుతున్నాయి. కానీ ప్యాకేజీ నెంబర్ 5కు సంబంధించిన మేనేజర్ దానిని బ్రేక్ చేసి ఒకటో రిడ్జ్ నుండి మట్టిని అక్రమంగా ఐదుకు తరలిస్తున్నారు. అంటే ఒకటవ రిడ్జ్ ఆదిలోనే అవినీతి జరుగుతోందని ముంపు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఐదవ ప్యాకేజీ పై భిన్నభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం నిర్మించబడిన ఆనకట్ట ఎత్తుకు ప్రభుత్వం నుండి మంజూరైన బిల్లుకు చాలా ఎక్సెస్ ఉందనే గుసగుసలు గుప్పుమంటున్నాయి. రెండు నుంచి మూడు మీటర్ల వరకు ముందుగానే ముందస్తు బిల్లు సాంక్షన్ చేసుకున్నట్లు లక్ష్మణాపురం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జికేసికి సంబంధించిన మేనేజర్ కీలక పాత్ర పోషిస్తూ తమను భయభ్రాంతులకు గురి చేస్తూ అవినీతికి తెరలేరుతున్నారని లక్ష్మాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరి మునిగిపోయి మిగతా మండల ప్రజల శ్రేయస్సు కోసం తాము త్యాగం చేస్తుంటే మధ్యలో ఉన్న కొంతమందికి అవకాశంగా మారిందని వాళ్ళు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుపై అవినీతి బాగోతం బాగోతంపై గ్రౌండ్ రిపోర్ట్ మరో కథనం ద్వారా మీ ముందుకు.

# మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులు ఉండవు ఎవరు చెప్పినా వినను

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- ఇది నా ఒక్కడి నిర్ణయం కాదు మునుగోడు నియోజకవర్గ ప్రజల ప్రతి ఒక్కరి నిర్ణయం**

**- నా గెలుపు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అంకితం**

**- ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, శ్రేణులు, అభిమానులు బారి ఎత్తున ఘన స్వాగతం**





మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులు ఉండవు అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి మునుగోడు నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు మండల కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్‌కి పూలమాలవేసి నివాళులర్పించినారు. శనివారం శాసన సభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికినారు. అనంతరం తన వ్యక్తి గత క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో ముఖాముఖి నిర్వహించారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో బెల్టు షాపులు ఉండవు అని ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నామని చేతులు లేపి మద్దతు తెలిపిన ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ బెల్ట్ షాప్ ల విషయంలో మునుగోడు ప్రజలు ఎవరు చెప్పినా వినను నా పదవి పోయినా పర్వాలేదు. ఇది నా ఒక్కడి నిర్ణయం కాదు నియోజకవర్గ ప్రజల ప్రతి ఒక్కరి నిర్ణయం తీసుకున్నాను అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తెలిపారు.మునుగోడు గడ్డ మీద గెలుపు ఒక రాజగోపాల్ రెడ్డిది కాదు గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తలది అన్నారు. నా గెలుపును మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తున్నన్నారు. మునుగోడు ప్రజలు కార్యకర్తల తరఫున మంత్రి పదవి చేపట్టిన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అభినందనలు తెలియజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేశాక తెలంగాణకు నిజమైన స్వాతంత్రం వచ్చింది మన ఆత్మగౌరవం నిలబడింది అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల చెమట చుక్కల ఫలితమే 40000 భారీ మెజారిటీ సాధించానని అన్నారు. ఉదయ సముద్రం, కిస్తరాంపల్లి చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి సాగు నీరు తెచ్చుటకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా మంచి రోడ్లు పచ్చదనం కనిపించేలా అభివృద్ధి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఇంకా పగటి కలలు కంటుంది అన్నారు. భూ నిర్వాసితులకు 100% న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు, కొంపల్లి సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్ వివిధ గ్రామాల అద్యక్షులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య



# బుద్ధవనం, శిల్పాలు ఆకట్టుకున్నాయి

## అమెరికా బౌద్ధ పరిశోధకులు భాస్కర్, శ్రీనగేష్

## బుద్ధవనం ప్రత్యేకతలను వివరించిన శివనాగిరెడ్డి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో శిల్పాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని అమెరికా దేశంలో ఉంటున్న బౌద్ధ పరిశోధకులు భాస్కర్, తలాటం శ్రీనగేష్‌లు చెప్పారు. పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా బుద్ధవనం గురించి తెలుసుకున్న వీరిరువురు ఆదివారం నాడు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం బుద్ధిస్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుద్ధవనం-బౌద్ధ వారసత్వ థీమ్ పార్కులోని బుద్ద చరిత్రవనం, జాతకవనం, స్థూపవనం, శ్రీలంక బుద్ధుని శిల్పం, మహాస్తూపంలోని ఆచార్య నాగార్జున శిల్పం, బుద్ధుని ధాతు పెటికలను, మహాస్థూలం చుట్టూ అలంకరించిన బౌద్ధ శిల్పాల గురించి వారికి వివరించారు. నాగార్జునకొండ పర్యాటకులకు, బుద్ధవనం ప్రత్యేక ఆకర్షణ అని, దేశా విదేశా బౌద్ధ పరిశోధకుడు భాస్కర్, జెన్ బౌద్ధ పరిశోధకుడు శ్రీనగేష్ చెప్పారు. దేశంలోనే అత్యున్నత ప్రాణామాలతో విలక్షణంగా తీర్చిదిద్దిన బుద్ధవనం, రాగల రోజుల్లో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రం అవుతుందని వారన్నారు. అనంతరం వారికి విజయ విహార్ లోని నడిచే బుద్ధుని శిల్పం, మినీ బుద్ధవనం లోని శిల్పాల గురించి శివనాగిరెడ్డి వివరించారు. బుద్ధవనంలో మహాస్తూపం కప్పుపై ఆకాశాన్ని సృష్టించిన ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను వారు అభినందించారని ఆయన చెప్పారు. వీరి వెంట బుద్ధవనం సిబ్బంది, పలువురు గైడ్లు వీరి వెంట ఉన్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానంలో అన్నదానం చేసిన నక్క వెంకటేష్

## - రజిత దంపతులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధి తంగడపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానంలో నక్క వెంకటేష్ - రజిత దంపతులు ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి వడి బియ్యం కార్యక్రమంలో భాగంగా దేవాలయం నందు ముదిరాజు కులస్తులకు, భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ అధ్యక్షుడు విగ్నేష్, ఉపాధ్యక్షుడు పుల్లయ్య, సహాయ కార్యదర్శి శంకరయ్య, వెంకటయ్య, శ్రీను, బుచ్చయ్య అంజయ్య, శివ,ఎం శివ, నక్క కిరణ్ ,శ్రీశైలం, క్రాంతి కుమార్ అధిక సంఖ్యలో ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా

# ఆరోగ్య శ్రీ, మహిళల ఉచిత బస్సు ప్రయాణ బ్రోచర్ ఆవిష్కరణ

ఆత్మకూర్ ఎం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేకంగా మహిళల కోసం, పేద, మధ్యతరగతి కుటుంబ సభ్యుల కోసం ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల రూపాయలతో ఉరోగ్య శ్రీ పథకాల బ్రోచర్ ఆవిష్కరణ ఆలేరు పట్టణ కేంద్రం పిహెచ్‌సి(పాథమిక ఆరోగ్య కేంద్రం) కార్యాలయం వద్ద రేపు ఉదయం 10:30గం.లకు మన ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. కావునా అందరూ రాగలరు అని కోరుతున్నాము. అని కోడె నగేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా

## అసెంబ్లీ సమావేశాల తర్వాత ప్రతి గ్రామంలో పర్యటిస్తా

## ప్రభుత్వ పథకాలు ఇంటింటికి చేరేలా చూస్తా

## ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి









కోదాడ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం హైదరాబాద్ నుంచి కోదాడకు తొలిసారి వచ్చిన ఆమెకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి కోదాడ వరకు వెంట ఉండి సాదర స్వాగతం పలికిన వేనేపల్లి చందర్‌రావు, డేగ బాబు తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి నాయకులు, ప్రజలను కలిసి ధన్యవాదాలు తెలుపుతానని వివరించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వ పథకాలు ఇంటింటికి చేరేలా తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. వేనేపల్లి చందర్‌రావు, ఎర్నేని బాబు, ముత్తవరపు పాండురంగారావు, మహబూబ్ జాని, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మంగమణి, సామినేని ప్రమీల, రమేష్, బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఉమ నర్సింహారెడ్డి, చందా నిర్మల, కందుల కోటేశ్వరరావు, బషీర్, అల్తాఫ్ హుస్సేన్, గుండపునేని నాగేశ్వరరావు, పద్మ, షాబుద్దీన్, యాదగిరి, కర్రి శివ, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**కార్యకర్తలు, నాయకుల సంబరాలు**

ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారి కోదాడకు వచ్చిన పద్మావతికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సంబరాలు చేసుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రజలకు అభివాదం చేశారు. పండుగ వాతావరణం నెలకొన్నది.

**బొడ్రాయి వద్ద పూజలు**

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆదివారం కోదాడ బొడ్రాయి వద్ద పూజలు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారి వచ్చిన సందర్భంగా బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

## మంత్రిగానే సచివాలయం విడిచి వెళ్లారు

# మంత్రిగానే అడుగుపెట్టిన కోమటిరెడ్డి

## పుష్కరకాలం వేచి చూచిన కోమటిరెడ్డి అభిమానులు

*నల్లగొండ జిల్లా బ్యూరో*

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగానే సచివాలయం విడిచి వెళ్లారు... మంత్రిగానే 2023డిసెంబర్ 10న అడుగు పెట్టారు. 2011అక్టోబర్ 1 నుంచి 2023 డిసెంబర్ 10 అంటే పుష్కరకాలం పైబడి ఉన్న రాజకీయ నాయకులలో కోమటిరెడ్డి ఒకరు. కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ సాధనకోసం 2011 అక్టోబర్ 1న తన పదవికి రాజీనామ చేసినప్పటి నుంచి ఈ రోజు వరకు ఆయన సచివాలయం గడప తొక్కలేదు. నీళ్ళు, నిధులు, నియామకాలంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంకోసం ఉద్యమిస్తున్న రోజుల్లో తెలంలగాణ సాధించుకున్నాకే తిరిగి సెక్రటేరియట్ లో అడుగు పెడతానని అంటూ శపథం చేశారు. అనంతరం ఆయన రాజీనామ పత్రాన్ని నేరుగా గవర్నర్ కే పంపారు. కోమటిరెడ్డి తో పాటు మొత్తం నలుగురు మంత్రుల పదవీ త్యాగంతో తెలంగాణ ఉద్యమానికి పెద్ద ఊపొచ్చింది. అయితే కోమటిరెడ్డి రాజీనామతో ఆగకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి ఢి ల్లీ కాంగ్రెస్ అధిష్టానం పై వత్తిడి తెచ్చారు. దీంతో అధిష్టానం డిసెంబర్ 9న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మహోన్నత త్యాగ ఫలితాన్ని టిఆర్ఎస్ ఘనతగా క్రె డిట్ కొట్టేసి 2014లో అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి కి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమాత్రం సహకరించలేదు. వైఎస్ఆర్ హయాంలో కోమటిరెడ్డి చొరవతో మంజూరైన ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ పూర్తి చేయమని కోరేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ అపాయిట్ మెంట్ అడిగినా ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సెక్రటేరియట్ లోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇన్నాళ్లకు కోమటిరెడ్డి శపథం నెరవేర్చుకున్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం ఆయన సెక్రటేరియట్ లోని 5వ ఫ్లోర్ లో రోడ్లు భవనాల శాఖ, సినీమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా సచివాలయం వదిలి వెళ్లారు. తిరిగి మంత్రిగానే అడుగు పెట్టారని,ఆయన కార్యకర్తలు అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

# కాంగ్రె స్ గ్యారెంటీ పథకాలకు శ్రీకారం

## ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలలో ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు సాగుతుంది. ఆదివారం మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణాన్ని దేవరకొండ బస్టాండ్ లో శాసనసభ్యులు బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిక్స్ గారెంటీ పథకాలను అమలు చేస్తామని, అందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 చొప్పున ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తామని, నేడు హామీలో భాగంగా ఉచిత బస్ ప్రయాణ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించారు. అలాగే చేయూత పథకం ద్వారా 4000 పెన్షన్, 10 లక్షల ఆరోగ్య శ్రీ ప్రకటించారు. ఇవి కాక ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లులేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం తో పాటు ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు పథకాలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తులు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ,డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్, ఎంపీపీలు నల్లగాస్ జాన్ యాదవ్, మల్లెపల్లి రేఖ శ్రీధర్ రెడ్డి, కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, నేతల భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పూర్తి ఆరోగ్య భరోసా రాజీవ్ ఆరోగ్య శ్రీ

## ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి







కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు పూర్తి ఆరోగ్య భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం పొందవచ్చున్నారు. చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సూర్యనారాయణ, హాస్పిటల్ సూపరింటెండెంట్ దశరధ, డాక్టర్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైద్యులు, వైద్యాధికారులు విజయ్, మంగమ్మ, మమత, వైష్ణవి, సురేష్ నారాయణ, నరసింహ, భావసింగ్ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బత్తిని ఉప్పలయ్య గౌడ్



ఆత్మకూర్ ఎం, మేజర్‌న్యూస్ : మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజల సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజాభిమానంతో అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలవడం, ఏఐసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మాజీ అధ్యక్షురాలు తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో సీఎం సారధ్యంలో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మకూరు మండల ఓబీసీ బత్తిని ఉప్పలయ్య గౌడ్, ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గం, ఆత్మకూరు మండల ఎంతో అభివృద్ధి జరగాలని కోరారు.

# రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యుడిగా ఎన్నికైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తొలిసారిగా చౌటుప్పల్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతానన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుకై అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



మునుగోడు శాసనసభ్యుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తొలిసారిగా చౌటుప్పల్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుకై కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మునుగోడు ప్రజల కోసం, అభివృద్ధి కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆనాడు పదవి త్యాగం చేశారని, అది మునుగోడు ప్రజలు గ్రహించారన్నారు. మునుగోడు అభివృద్ధి కేవలం రాజగోపాల్ రెడ్డితోనే జరుగుతుందని ప్రజలు విశ్వసించారు కాబట్టే రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజలు అఖండ విజయం సాధించి పెట్టార న్నారు. కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో మునుగోడును ఉత్తమ నియోజకవర్గంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీర్చి దిద్దుతారనడంలో సందేహం లేదన్నారు.

***మునుగోడు :*** మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొంది శనివారం తెలంగాణ శాసన సభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోని తన వ్యక్తి గత క్యాంప్ కార్యాలయానికి వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చండూరు సీఐ సిహెచ్ వెంకట్, మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు, చండూరు ఎస్ఐ సురేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారితో మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని తెలుపుతూ సమస్యల మీద స్టేషన్‌కు ప్రతి ఒక్కరికీ సత్వర న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కువ భూమి సమస్యల వచ్చే పిర్యాదు దారులకు నాన్చుడు దోరణి అవలంబించకుండ వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి, కుంభం చిత్రపటాలకు పాలాభిషేకం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆదివారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌లో ముక్తాపూర్లో సోనియా గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకి పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలు చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నార్లకంటి రామ్ రెడ్డి, ఇట్టమోని మహేష్, కారింగు శ్రీను, కొండమడుగు శ్రీకాంత్, గుండ్ల వేణు, మునుకుంట్ల పోచయ్య, మునుకుంట్ల రాజు, మునుకుంట్ల లక్ష్మణ్, సిద్దగోని మహేష్, పోతగళ్ల రవి, చంద్రయ్య, మీసాల స్వామి, కొండమడుగు బాలకృష్ణ, భాస్కర్ రెడ్డి, శ్రీశైలం రఘురామ్, అశోక్, వీరాస్వామి, కొండమడుగు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


# ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

## భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నరసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు.స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణచేశారు.నరసింహుని జన్మనక్షత్రం సందర్భంగా ఆలయ ముఖ మండపంలో 108 శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశా లలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పెరుగుతో వేదమంత్రలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. ఆలయంలో సుమారు ఉత్సవం సుమారు గంటన్నర పాటు కొనసాగింది. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద పండితులు.. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి ఈవో ఎన్ గీత, సూపర్డెంట్ సురేందర్ రెడ్డి, అర్చకులు,అధికారులు పాల్గొన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో గుట్ట చుట్టూ భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రికార్డ్ స్థాయిలో ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 1,09,40,868.







# వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా కాచారం పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రసైల్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ యొక్క బ్రోచర్ని ఆదివారం నాడు ఆవిష్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు...ఈ సందర్భంగా వెంచర్ ఎండి మాట్లాడుతూ తమ వెంచర్‌లో అతి తక్కువ ధరకే ప్లాట్లు విక్రయిస్తున్నామని సంస్థ చైర్మన్ తెలిపారు. కస్టమర్లకు నమ్మకంగా ప్లాట్ల విక్రయం చేస్తున్నామన్నారు. వెంచర్ల సరసమైన ధరలకే విక్రయిస్తూ తమ కస్టమర్లకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నామని తెలిపారు. అన్ని హంగులతో కూడిన ప్లాట్లు సకల సౌకర్యాలతో తమ వెంచర్ల ప్లాట్లు కలవని తెలిపారు. డిటిసిపి అనుమతులతో కూడిన ప్లాట్లను తాము విక్రయిస్తున్నా మన్నారు. అనంతరం ప్రసైల్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసైల్ ఇన్ఫ్రా చైర్మన్ చైర్మన్ కుమార్ బి.ప్రసన్న, ప్రసైల్ఇన్ఫ్రా ఎం.డి.నటరాజ్, మల్లికార్జున రెడ్డి, శేషా ద్రి, చందు క్యాసగళ్ల, అరుణ్, భగత్, చంద్రశేఖర్ మధు, మోహన్ బాబు, శ్యామ్ ప్రసాద్, ఉపేందర్, ఉపేంద్ర, శ్రవన్ రెడ్డి, రామారావు, వరలక్ష్మి పాల్గొన్నారు.



సూర్య


# ఎమ్మెల్యేను కలిసిన అన్నెబోయిన సుధాకర్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : నూతనంగా ఎన్నికైన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను ఆదివారం శాలిగౌరారం మండల ఎలక్షన్ కమిటి చైర్మన్ అన్నెబోయిన సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాకాల సతీష్, యానాల లింగారెడి, యానాల వీరారెడ్డి, కోనపాకుల పెద్ద వెంకన్న, కోన్నపాకుల చిన్న వెంకన్న తదితురులు పాల్గొన్నారు.

# అధికారంలో ఎవరు ఉన్న ప్రజల పక్షాన ఉండి పోరాడేది కమ్యూనిస్టులే

– చెరుపల్లి సీతారాములు




భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ప్రజల పక్షాన ఉండి పోరాటాలను చేసేది కమ్యూనిస్టులేనని సిపియం కేంద్ర కమీటి సభులు చెరుపల్లి సీతారాములు అన్నారు. భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమీటి సభ్యులు బట్టుపల్లి అనురాధ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గోని మాటలాడుతు ప్రజా సమస్యలపై నిత్యం ప్రజల వైపు ఉండి సమస్యల పరిష్కరం కోసం పోరాడుతున్నది కమ్యూనిస్టులు అని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోరాటాలను నిర్వహించామని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడ ప్రజల సమస్యలపైన పోరాటాలను నిర్వహిస్తున్నటు తెల్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తన మేనిఫేస్టోలో అనేక హమీలను ఇచ్చి వాటిని నేరవేర్చలేదని అన్నారు. కుటుంబ పాలనగా సాగినదని తెల్పారు. కాని కాంగ్రేస్ పార్టీ కూడ ఇచ్చిన హమీలను అమలు చేయాలని, అందుకు తాము ప్రజల సక్షాన పోరాటం చేస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో ఎండి జహంగీర్, కొండమడుగు నరసింహ, పైళ్ల ఆశయ్య, మల్లేశం, దాసరి పాండు తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి శాసనసభ్యులు, స్థానిక ఉద్యమ నాయకుడు మందుల సామేల్‌ను హైదరాబాదులోని ఆయన నివాసంలో స్థానిక నాయకులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కందుకూరి మంగమ్మ వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ నాయకులు కూరెల్ల ఉప్పలయ్య, మోత్కూర్ సురేష్, కూరెల్ల కృష్ణ, కూరెళ్ళ నవీన్, కూరెల్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్యారంటీలకు వారంటీ లేదన్న వారికి సమాధానం ఇచ్చాము

- ఎమ్మెల్యే బాలునాయక్
- మాల్, కురుమేడు చింతపల్లిలో ఘనస్వాగతం
- గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు
- ఆర్టీసీ ఉచిత పథకం పై మహిళలతో చర్చించిన ఎమ్మెల్యే






చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 పథకాలకు వారంటీ లేదన్న వారికి మూడు పథకాలతో సమాధానం ఇచ్చామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా మాల్ వి.టి.నగర్, పోలేపల్లి రాంనగర్, కురుమేడు, చింతపల్లికు వచ్చిన సందర్భంగా కార్యకర్తలు గజమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, గోపాల్, రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, పాషా, నగేష్, మద్దెల కృష్ణ, ముడిగ మల్లేష్, పాలకుర్ల కృష్ణ, రహీం, ఇమ్రాన్, శీను అజార్ రషీద్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు ఉన్నారు. కురుమేడు గ్రామంలో ఎమ్మెల్యే బాలునాయక్‌కు ఘన స్వాగతం పలికారు. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు చిక్కొండ సాయిరాం, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, ఆర్.ఎన్.ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య, కాటంరాజు, రమేష్, పవన్, ఎస్.కె.గౌస్ పాషా, యాదయ్య, శేఖర్, సాలయ్య, ఖలీల్, నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు. చింతపల్లి మండల తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే బాలు నాయక్ కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్, మండల ఉపాధ్యక్షుడు దోటి సంతోష్, గోడకొండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డగోని పెద్దయ్య తదితరులు ఉన్నారు.

# తుంగతుర్తిలో ప్రతి సమస్యను నా సమస్యగా చూసుకొని పరిష్కరిస్తా

## రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తానని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం తుంగతుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ్య శ్రీ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. పెట్టుబడితో ఎమ్మెల్యేను కాలేదు, ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లు వేసి ప్రత్యర్థి పై 51 వేల చిల్లర మెజార్టీతో నన్ను గెలిపించినారు. అందువలన ఈ మందుల సామెల్ అందరి సామేలుగా కొనసాగుతానని తెలిపినారు. ప్రభుత్వం ద్వారా అమలు చేసే ప్రతి పథకాన్ని నియోజకవర్గ ప్రజలకు అందుతాయని ఆదిశగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ ఆరోగ్య శ్రీ అందుతుందని, ప్రభుత్వం 5 లక్షలనుండి 10 లక్షలకు వైద్య సహాయం అందిస్తుందని వెల్లడించినారు. మ్యానిఫెస్టోలో ప్రజలకు చెప్పిన 6 గ్యారంటీలలో ముందుగా మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలుతో పేదలలో సంతోషం వెలకట్టలేనిదని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ గోడ పత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. తదుపరి మహాలక్ష్మి పథకంలో భాగంగా జెండా ఊపి బస్సును ప్రారంభించినారు ఈ పథకము ద్వారా మహిళలు పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగా రాష్ట్రమంతట ప్రయాణించవచ్చని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పి.డి. కిరణ్ కుమార్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ కోటా చలం, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ నిర్మల్ కుమార్, డి.సి.సి. అధ్యక్షులు చెవిటి వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, అన్నారం సర్పంచ్ మిట్ట గడుపుల అనుక్, కాంగ్రెస్ నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని మోటే నర్సమ్మ కూమరుని వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, ఎండి అక్రమ్, రచ్చ లక్ష్మణ్, రామిని రమేష్, సాల్వేరు లింగం, కోటా సుధాకర్, గోలుసుల ప్రసాద్, మెటే రమేష్,కోమ్ము శేఖర్, ఎండి హజార్, షభీర్ అలీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పసుల అశోక్ యాదవ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నల్లగొండ నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆదివారం మంత్రి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలందరికీ అందేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు.